# జీవిత భాగస్వాములు

రచన:
"రావి"

తాను వ్రాసిన కాగితాలను ఒత్తుగా పెట్టింది రాధ. వాటన్నింటికి 'పిన్' తగిలించి కవరులోపెట్టి 'కృష్ణ' గార్కి అని వ్రాసి కవరు అంటించింది. కుర్చీమీదనుంచి లేచి అటు ఇటు చూచింది. పెళ్ళికూడ బలే సమ్మరంగా వుంది. ఒక అబ్బాయి తన గది ముందునుండి పరుగుతీస్తూ పోతుంటే పిలిచింది. వాడు ఆమె దగ్గరకువచ్చి పిల్చింది ఎందుకో అన్నట్లు చూసాడు.

"పెండ్లికొడుకు తెలుసా?" అడిగింది రాధ వాడిని.
'ఓ!' ఠీవిగా జవాబిచ్చాడు.

'ఎవ్వరు చూడకుండ ఓ కవరు ఆయనికి అందిస్తావా? నీకు మంచి తాయిలం పెడతాను." కవరు అందిస్తూ ఆడ చూయించింది.

"ఓ...అనడము, అందించిన కవరు పుచ్చుకుని పరుగు తీయడము" ఒకసారి జరిగాయి.

'రాధా! ఎక్కడున్నావమ్మా!' పిలిచారు ఆమెని. ఇక కార్యరంగంలో ప్రవేశించక తప్పదనుకుంది రాధ.

కవరు పెళ్ళికుమారునికి అందించి ఒకే లగువు కాడా అబ్బాయి. నూతన వస్త్రాలు ధరించి నవ్యాలంకారులన్నీ ముగించుకున్న పెండ్లికుమారుడు తనకు అందజేయబడిన కవరు మీద అక్షరాలు చూచుకొన్నాడు. ముత్యాల్లా, అందంగావున్న అక్షరాలు వుత్తరం వ్రాసిన వారెవరో తెలిసిపోయింది. సిగిరేట్ వెలిగించి కవరు జాగ్రత్తగా చించాడు. కాగితాలు చేతిలోకితీసుకుని చదవటము మొదలుపెట్టాడు.

'డియర్ బావా!!


రేపటినుండి నీవు వివాహితుల జీవితలోనికి చేరి పోతావు. బాధ్యతలు నిన్ను చుట్టుకుంటాయి నీవారి కోసము నీవు నీరక్తాన్ని పిండి ధారపోయటానికి సిద్ధమవుతవు ఆదొక లోకమైపోతుంది నీకు. నీకు ఈనాటి రాధ ఆ నాడు గర్తుకురాకపోవచ్చు. అందుకు నా ఆఖరి విన్నపాన్ని నీ ముందుంచుతున్నాను. తల్లిని దండ్రిని కోల్పోయిన నా దురదృష్టానికి నేనెంతో కుమిలిపోతున్న వేళ - ఆప్యాయతలు - అనురాగతలు ఒంట బట్టించుకున్న మామయ్య అత్తయ్యలు నన్ను చేరదీసి ఎంతో ప్రేమభావంతో పెంచి పెద్దచేసి విద్యా బుద్ధులు నేర్పించారు. వారి చల్లని చూపే నాకు లేకుంటే నేను నేమైపోయేదాన్నో. అది నాకెల్లవేళల గుర్తుంటూనే వుంటుంది. సదా వారికి నా కృతజ్ఞతలు.

అట్టి ప్రేమ మూర్తుల పుత్రుడవు నీవు. నీ, నా, భావాలు వాదోపవాదాల చింతలో చేరి కూర్చున్నాయి. ప్రతి విషయంలో నేను ఔనన్నదాన్ని కాదనడము కాదన్నదానిని ఔననటము జరుగుతూవచ్చింది. ఎప్పుడూ క్రీచులాటలతో మనం నడిచాము. నేనైన నీభావాలకు అనుగుణ్యంగా ఔను అంటూ తలవూపుకుంటూపోతే బావుండేది, కాని, ఎందుకో ఆత్మవంచన చేసుకోలేక పోయేదాన్ని. నాలోని భావస్వేచ్ఛను అరికట్టుకోలేని ఫలితంగా మన మధ్య వాద ప్రతివాదాలు జరిగేవి నీ వాదనలో ఓటమని అంగీకరించలేని నీవు నా కంపని వాయించి జయాన్ని చేకూర్చుకొనేవాడివి. ఆ తర్వాత నీ వడిలో తలపెట్టుకుని గోడు గోడుమనేదాన్ని. నన్ను బుజ్జగించేవంతు నీదయ్యేది. నావాదాన్ని ఎందుకు సమర్ధించవు రాధా! నేనసలే ముక్కోపిని! నా వాదనలో తప్పువున్నా కోపంవస్తే నన్ను నేను మరచి పోతాను, ఇప్పుడు చూడు ఆగులాబీ వంటి చెక్కిల్లు ఎలా కందిపొయ్యాయో? అని నీవు అంటూంటే... అలా చేయబట్టే నేను నీ! సానుభూతి పొందగలిగాను గదా అని సంతోషించేదాన్ని నీ చుట్టు నా భావాలు పరిభ్రమిస్తుండేవి...ఆలోచనల్లో... ఊహా ప్రపంచల్లో తేలిపోయేదాన్ని ..

చదువుకునే సమయంలో విడిపోయాము. నీదారి నీది నాదారి నాది. ఎప్పుడో సెలవుల్లో కలుస్తుండేవాళ్ళం... ఉన్న ఆకొద్ది రోజుల్లోను మాటా మంతీ లేకుండా నీ పుస్తకాల్లో మునిగిపోయేవాడివి. 'ఏమిటీ గంభీరం?' అనుకునేదాన్ని. అయినా పట్టుదలలో నీకు ఏ మాత్రం తీసిపోను. కాని నా హృదయంలో నీకొరకు అనురాగ పుష్పాలు పూయించేదాన్ని వాటిని సమర్పింప బోయేంతలో ఏదో అభిమానం...

బ్రతుకగలననే ఆశలేని రోగం రావటము., బహుశా అది నాకు వరముగా భావిస్తున్నాను. నా స్థితిని గురించి మామయ్య వ్రాసిన వుత్తరం అందుకొని రెక్కలు కట్టుకువచ్చి నా చెంత వాలావు. అప్పుడుగాని నీ యెదలోని నా పైని అనురాగం తెలియలేదు నాకు. డాక్టరుగా సిద్ధ హస్తుడుగాబోతున్న నీవు మొదటి రోగిగా నన్ను స్వీకరించావు. నేను బ్రతికానంటే నీ చేతిలోగల ... నీలోని ప్రేమైక రసభావము. ఆ స్థితిలో నా చెంత వుండి...తదేకంగా నన్ను చూస్తుంటే నీ కళ్లలో వదిలే అశ్రువులు...నీలోని వ్యధను తెలిపేది. అది నా అదృష్టం. అమృత మూర్తులీ యిద్దరే అనుకున్న కాని నీ అనురాగం చూచి నా అభిప్రాయం తప్పని తేలింది... బావా! నేనెంత భాగ్యశాలిని?. నా ఆరోగ్యం కుదుటపడగా డిల్లి పట్నం వెళ్ళిపోయావు. కాలం, మరి కాలం ముందుకు సాగింది. మామయ్య ఈ లోకం చాలించారు. మనలను సమాదానించ లేక తాను సమాధాన పడలేక అత్తయ్య పడిన ఆవేదన తెలుపలేను. ఎందుకో నాలో చీకాకు ఏర్పడింది. ఆత్మ తృప్తి కొరకు స్నేహితురాలు జమునతో తిరిగేదాన్ని. ఒంటరిగావుంటే ఆలోచనలు వేపుకు తినేవి. అందుకే స్నేహితురాల్ని ఆశ్రయించాను. ఆ సంధర్భంలో మనస్సులో ఏభావం వుంచుకొని జమున సోదరుడు నా స్నేహాన్ని కోరాడో నాకు తెలియదు. కాని అప్పుడప్పుడు మా స్నేహితురాండ్రు సంభాషణలో పాలు పంచుకునేవాడు. అతని మాటలు చిత్రంగా వుండేవి. నా పరితాపాన్ని దూరం చేసేలా వుండేవి. అందుకే అతని జోక్యాన్ని కాదనలేక పోయేదాన్ని.

డాక్టరుగా ఊరికి వచ్చావు. ప్రాక్టీస్ ప్రారంభించావు నీ ఆర్జన పెరిగింది. రోగుల సేవలో నీ సుఖ, శాంతులు గమనించని స్థితికి వచ్చావు. నీ అభిప్రాయం మంచిదే-కాని నీ ఆరోగ్యాన్నికూడ గమనించనంతటి సేవ మంచిదికాదని నీకు విస్పష్టం చేయడము వల్ల పసితనంలో తిన్న దెబ్బ ఆగ్రికయోవతినయ్యాక తిన్నాను. నా కనుకొలుకుల్లో-చిందుతున్న కన్నీటిని చూచి భరించలేని నీవు-నన్ను సానునయింప జూచావు. కాని నేను నీకా అవకాశాన్ని యివ్వలేదు. ఆత్మభిమానం దెబ్బ తిన్నందున బహుశా ఆలా చేశానను కుంటాను.




నా ప్రవర్తన నీ దృష్టికి వచ్చియుండవచ్చు-వున్నట్టుండి ఒకనాడు నీ ఏకాంతమందిరములోనికి రమ్మన్నావు. ఎందుకో తెలియని నేను ఒంటరిగా నీ గదిలోకిరాను జంకాను. అయిన వచ్చాను. తలవంచుకు నిలబడిన నన్ను చూచి-

"రాధా! స్త్రీగా నీకు కొన్ని ధర్మాలున్నాయి. వాటిని విస్మరించి తిరగడము నీకు సముచితముగాదు' నీకా జమున సోదరుడు యిష్టమైతే, వెంటనే వివాహం నిశ్చయంచేసుకో. లేదా నీ స్వేచ్ఛను దుర్వినియోగం జేసుకుంటే నిన్ను పెంచినవారిని అగౌరవ పరచడమే ఔతుంది'' అన్నావు.

అసలు నీవనుకున్న భావాలు జమున సోదరుని పట్లను నాకు లేనే లేవు. ఈజాబు నీకు సమాధానము యివ్వగలదు. నీవు ఆలా అనగానే అమాంతం నీ ఎదపై తలపెట్టి రోదించాను. నీ పవిత్ర హస్తం నా తలను నిమిరింది. నాకు స్వాంతన చిక్కి వెళ్ళిపోయాను.

ఆ మరునాడే అత్తయ్యతో నామీద ప్రస్తాపన చేశావు. నా ప్రవర్తనని చూపావు. అందుకు ఆమె నన్ను చీవాట్లు పెడుతూ-'రాధా ఈ యింటి కోడలురా! లేని పోని ఆలోచనలు చేయకు అంది. బావా అప్పుడు చూశాను నీ ముఖములో వెలిసే వెలుగురేఖల్ని.

అత్తయ్యకు నీ సమ్మతి తెలియచేశావు. నీ సమ్మతి నా హృదయంలో అమృతపు సుధారసములను చిలకరించాయి.

బావా! ఈ నాటి రాధ రేపు నీదవుతుంది. మనపూర్వ భావాలు నెమరు నెమరు వేసుకుంటే ఫలితాలు అస్తవ్యపుల కావుగదా అనిపిస్తుంది. అయిన నా అనురాగ బంధంలో నిన్ను బంధించి వుంచనా అనే భరోసా నాలో ఏ మూలో తొంగిచూస్తుంటుంది. రేపటి నుండి మనం జీవితాన్ని పంచుకునే భాగస్వాములము. నా వారికి నేను ఆత్మ తృప్తి చెల్లించేదానిగా వుండాలని నన్ను ఆశీర్వదించు బావా!!

నీ ప్రేమానురాగవల్లి.
'రాధా'

జాబుపూర్తి చేసిన 'కృష్ణ' ఆనందాలతో పులకించిపోయాడు. కుర్చీనుంచి లేచి గబ గబ అడుగులు వేస్తూ పెళ్ళికూతురు గదివైపు నడిచాడు. రాధ గదిలో, ప్రవేశించి "రా.. ధా.." పిలిచాడు.

పిలుపువిని తల త్రిప్పి చూచింది రాధ. అలంకారాల మధ్య వెలిగిపోతున్న బావని చూసి.

"బావా! నీవా!! యిలా ...!!! ఆమె మాటపూర్తి కాకుండానే.

"రాధా! నా మీద నీకున్న ప్రేమని చక్కగా గుర్తించేట్లు చేశావు. అమ్మ బలవంతంతో ఒప్పుకున్నావేమో అనుకుని భయపడినాను. నీ మనస్సును విప్పిపరచావు నిన్ను పొందిన నీ అనురాగాన్ని అందుకున్న నేను ధన్యుడిని."

"నిన్ను పొందిన నేనుకూడ ధన్యురాలిని బావా" సిగ్గుతో తలవంచింది రాధ. ఆమెలోని అలంకారాలు వివిధ సొబగులీనుతున్నాయి. కృష్ణ ఆమెని సమీపించి తన బాహువులచే బంధించాడు. రాధ హర్షించిపోయింది. బాధ తేరుకని.

"అదిగో ఎవరో వస్తున్నారు బావా! వొదులు." అంది.

# యథార్థగాథ

రచన: శ్రీ ఎం. ఎస్. ఆర్. కె. ప్రసాద్.

వాలు కుర్చీలో కూర్చుని ఆంజనేయులు కణతలు నొక్కుకుంటున్నాడు. ఆలోచనలతో పగిలిపోయే తలకాయను, అందులోని మెదడునూ అదుపులో పెట్టి, విశ్రాంతిగా కొంచెంసేపు నిద్రపోదామని గంటనించీ చేస్తున్న ప్రయత్నం వృధా అవుతూనే వుంది. గడిచిన జీవితం పాత సినిమా రీలులాగా కళ్ళముందు మసకగా కనిపిస్తున్నది.

చిన్నప్పుడు వెంకటాపురంలో ఎలిమెంటరీ స్కూల్లో చదువుతున్నప్పుడు తను బాగా చురుకుగా, వుత్సాహంగా ఉండేవాడు. అదంతా ఇప్పుడేమయిందో! ఏ గంగలో కలిసిందో! తనూ, పరంధామయ్య, కామేశ్వర రావు, నిత్యానందం, రామచంద్రం ఒకే జట్టు. తెలుగు మాస్టరు పంచపాండవుల్లాగా చక్కగా ఉన్నార్రా అనేవాడు. కామేశ్వర రావు దానికి తగ్గట్టుగానే బొద్దుగా భీముడిలాగా వుండేవాడు. స్కూలుకి కలసి వెళ్ళేవారు, కలసి వచ్చేవారు, ఎస్సెల్సీ దాకా తామంతా ఒకే బెంచీలో కూర్చునేవాళ్ళు. ఇప్పుడు వాళ్ళంతా ఎక్కడ వున్నారో! ఎలా వున్నారో! ఏమో! తాను మాత్రం ఎదుగూ బొదుగూలేని ఈ బడి పంతులుగా మారాడు. స్కూలు ఫైనలు అయిన కొత్తలోనే పొలంపని చేస్తున్న తండ్రి పాము కాటుతో మరణించటంతో తనూ, తన తల్లీ

---

"కృష్ణా. బయట పురోహితులు నీకై కేకలువేస్తుంటే నీవిక్కడున్నావా! బలేవాడివే పద పద"

అమ్మమాట విని 'కృష్ణ' గభాలని రాధని విడిచిపెట్టాడు. రాధ సిగ్గుతో తలవాల్చింది. ఓరచూపులతో ఒకరినొకరు చూసుకున్నారు. కృష్ణ బయటకు నడిచాడు.

చిక్కలేనివారయ్యారు. మేనమామ దయతలచి తన ఇంటికి రమ్మన్నాడు. కానీ అమ్మ మాత్రం తన భర్త ఇచ్చిన (పడిపోవటానికి సిద్ధంగా వున్న) పెంకుటిల్లూ మూడెకరాల పొలం వదలి, అసలా వూరునే వదలి, రానంది. తనను బలవంతంగా మావయ్య వెంట పంపింది గుంటూరు.

గుంటూరు వచ్చిన తర్వాత మేనమామ వాళ్ళ కాళ్ళూ, వీళ్ళ కాళ్ళూ పట్టుకొని ట్రైనింగ్ స్కూల్లో చేర్పించాడు. ఎలాగో ట్రైనింగ్ అయిందనిపించాడు మెల్లిగా. ఈలోపలే మావయ్య కూతురు సుభద్రతో పెళ్ళికూడా జరిగిపోయింది. ట్రైనింగ్ అయిన తర్వాత మళ్ళీ వాళ్ళచుట్టూ వీళ్ళచుట్టూ ప్రదక్షిణాలు. సరే ఎలాగైతేనేం బెజవాడలో చివరికి ఓ మునిసిపల్ స్కూల్లో వుద్యోగం దొరికింది. జీతం సరిగా వచ్చినా రాకపోయినా, వుద్యోగం మాత్రం ఖాయమైందే. అక్కణ్ణించీ జీవితం ఒక గాడిలో పడినట్లు అయింది.

టీచరుగా చేరి పది సంవత్సరాలు అయినాయి కానీ జీతం మాత్రం గొర్రెకు బెత్తెడు తోకలాగా వుండి పోయింది. ధరలు మాత్రం రేసు గుర్రాల్లా పరిగెత్తుకు పోతున్నాయి. తన జీతం కనీస అవసరాలకే బొటా బొటీగా సరిపోవటం లేదు. అందుకే సుభద్ర ఒక అగ్గి పెట్టెల ఫాక్టరీలో వర్కర్‌గా చేరింది. ఆ రోజున తన కెంతో కోపం వచ్చింది. కానీ ఆ డబ్బులు రోజు కూరలకైనా పనికి వస్తాయనీ అదనీ ఇదనీ సుభద్ర బతి మాలుకూ నచ్చ చెప్పటంవల్ల తాను అంగీకరించాడు. ఈ పదేళ్ళలోనూ ఏడు కాన్పులు సుభద్రకు. కానీ ఇద్దరే కొడుకులూ ఒక కూతురు మిగిలారు. కొడుకు లిద్దరూ రామలక్ష్మణుల్లాగా ఎంతో అన్యోన్యంగా వున్నారు. కూతురు సీత పుట్టేముందే తన తల్లి సీతమ్మ మరణించటంతో కూతురుకు ఆ పేరు పెట్టాల్సివచ్చింది. తల్లి పోయినప్పుడు, పురుళ్ళకూ, పుణ్యాలకూ చేసిన అప్పులు తీర్చటానికి వున్న పొలంలో ఒక ఎకరం అమ్మేశాడు. తర్వాత మిగిలిన డబ్బు బ్యాంకులో వేసి, పొలాన్ని మంచి రైతైన రామయ్యకు కౌలుకిచ్చేశాడు. భగవంతుడి దయవల్ల బియ్యం కొనవలసిన అవసరం లేక పోయినా మిగిలినవి సమకూర్చుకోవటం చాలా కష్టమైంది తనకు, తనలాంటి మధ్య తరగతి ప్రజల జీవనమే కష్టతరం ఈ దేశంలో. రత్న గర్భ అని పేరు పడ్డ ఈ దేశంలో మధ్య తరగతి కుటుంబీకుడుగా పుట్టటంకంటే ఏ నల్లి గానో, దోమగానో, చీమగానో ఆఖరికి అడవిలో చెట్టుగానో పుట్టటం ఎన్నో రెట్లు నయం. ఎదుగుతున్న పిల్లలు, రోజురోజుకూ మారుతున్న విద్యా ప్రమాణాలు గంటగంటకూ మారే ధరలు వీటితో పాటు పరిగెత్తిపరిగెత్తి అలసిపోయాడు తను. అతి కష్టంమీద కూతురుకి పెళ్ళి చేయ గలిగాడు. మరో వుపాధ్యాయుడుకిచ్చి. ఆనంద్ ఆదర్శభావాలు గల యువకుడు. కొత్తగా ట్రైనింగ్ అయి మొదటి సారిగా తను పని చేస్తున్న స్కూల్లోనే చేరాడు. తన ఇంటికి ఏదో పనిమీద ఒక సారి వచ్చి సీతను చూచి మనసుపడి వివాహమాడాడు కానీ కట్నం లేకుండా. కానీ పెళ్ళి ఖర్చులకూ, కొడుకులను కాలేజీలో చేర్పించటానికీ మొదలైనవాటికి రెండో ఎకరం హారాయించుకు పోయింది.

ఆనంద్, సీత అప్పుడప్పుడు తమకు చేతనైన సహాయం చేసేవారు. తమ్ముళ్ళంటే సీతకు ఎంతో ప్రాణం కానీ క్రితం సంవత్సరమే ఆనంద్‌కు వేరే వూరు బదలీ అయింది. అదీకాకుండా ఇప్పుడు వారికి ఇద్దరు పిల్లలుకూడా. ఒక ప్లస్, ఒక మైనస్, అంతే బస్.

"నాన్నా రేపే పరీక్ష ఫీజు కట్టాలి" అని రాముడు వుదయం అన్నమాటలు ఇంకా చెవుల్లో మారుమ్రోగు తూనే వున్నాయి. పెద్దవాడు రాముడు మూడో సంవత్సరం బి. కాం. చదువుతున్నాడు, రెండోవాడు లక్ష్మణుడు రెండో సంవత్సరం బి. ఏ. చదువుతున్నాడు. గవర్నమెంటు కాలేజీ కాబట్టి సగం జీతం కట్టి ఎల్లాగో నెట్టుకొస్తున్నాడు. పెద్దవాడు అప్పుడప్పుడు కథలూ అవీ రాసీ పదీ పరకా తన ఖర్చుకు సంపాదించుకొం టున్నాడు. రెండోవాడు రెండు చిన్న ప్రయివేట్లు చెప్పు తున్నాడు. సుభద్ర ఆరోగ్యం అంతంత మాత్రంగా వుంది. అందుకని అగ్గిపెట్టెల ఫాక్టరీలో పని పూర్తిగా మానుకొంది పొలం తగ్గిపోవటంలో వచ్చే బియ్యం కూడా తగ్గిపోయాయి. భార్యాబిడ్డలు ఎంతో మంచి వారు కాబట్టి మంచి బట్టలు లేకపోయినా కొత్తబట్టల కోసం అడగకుండా కాలక్షేపం చేస్తున్నారు. తనకు

మాత్రం మంచి బట్టలు వున్నాయా! ఏం? ఏదో మొన్న పుట్టిన రోజునాడు పిల్లలు బలవంత పెడితే, సుభద్ర ముచ్చట పడితే ఒక పంచె, ఒక చొక్కా కొనుక్కున్నాడు. అప్పటికే రూ. 50 దాటిపోయింది. అదీ గాంధీగారి ఖద్దరు కాబట్టి నెల మొదటి వారంలో పుట్టిన రోజు రావడం బట్టీనూ. ఆ 50 రూపాయలూ ఇప్పుడు వున్నట్లయితే ఒకని ఫీజు కన్నా పనికి వచ్చేవి. సరిపోకపోయినా. అయినా మన ప్రభుత్వం పుస్తకాలూ, పరీక్ష ఫీజులూ, సెలవు రోజులూ పెంచుతుందే కాని చదువులో స్టాండర్డు మాత్రం పెంచదు. పైగా నెలాఖరులో ఈ ఫీజులేమిటో, ఇప్పటికే షావుకారు గొడవ చేస్తున్నాడు. పల్లెటూరిలో వున్న ఇల్లు మాత్రం అమ్మటానికి వీలు లేదు. అది తన తల్లి ఆఖరు కోరిక. అదీకాక ఇంకో రెండేళ్ళలో తాను రిటైరైపోతాడు. అప్పుడావూరిలో ప్రశాంతంగా గడపాలని తాను సుభద్ర నిశ్చయించుకొన్నారు. ఇంకొక్క ఆరు నెలలు కష్టపడితే పెద్దవాడు ఒక వొడ్డున పడతాడు. తర్వాత అదృష్టం. ఎక్కడైనా వుద్యోగం త్వరగా వస్తే మంచిదే. తాను పని చేసే స్కూలు హెడ్‌మాస్టరుగారి అల్లుడు ఓ జూనియర్ కాలేజీ పెట్టాడు ఈ మధ్యనే. దాంట్లోనే కొడుక్కి వుద్యోగం ఇప్పిస్తాలే అంజనేయులూ అన్నారు ఆయన. ఆయన అంటే ఆ పని చేస్తారు. కానీ ముందు పరీక్ష ప్యాసవ్వాలి. పరీక్షకు వెళ్ళాలీ అంటే రేపు ఫీజు కట్టాలి. ఫీజు కట్టాలి అంటే చేతిలో పైసా లేదు. అప్పు పుట్టేట్టు లేదు. షావుకారే గతి. లెక్క చూస్తే ఇప్పటికే ఆయన సుమారు రెండు వేలకు దాకా ఇచ్చాడు. పైగా వడ్డీ, ఇక లాభం లేదు. బియ్యం లేకపోయినా సరే పస్తున్నా సరే పిల్లల చదువుకు ఏమాత్రం లోటు చేయకూడదు. అందుకు ఒకటే మార్గం, ఆ వున్న ఎకరం పొలంకూడా అమ్మేయ్యాలి. తప్పదు భగవాన్ నా ఈ కార్యంలో సఫలీ కృతుణ్ణి చేయి, నా పిల్లల భవిష్యత్తును అంధకారం చేయకుండా వుండటానికి నేను చేసే ఈ ప్రయత్నం, దాని తర్వాత కలిగే ఫలితాలు మంచివిగా వుండేట్లు ఆశీర్వదించు చాలు. రేపు వుదయాన్నే షావుకారు దగ్గరకు వెళ్ళి పొలం ఆయనకే అమ్మేసి మిగిలిన డబ్బు తెచ్చి పరీక్ష ఫీజు కట్టాలి. ఇదే నిశ్చయం. ఈ నిర్ణయం మంచిదే. ఇది మంచిదైనా కాకపోయినా తప్పదు నా నిర్ణయం మారదు.



జె. జి. ఫిలింసువారి
"పుణ్యంకొద్ది పురుషుడు
చిత్రంలో
జయంతి.

Edited and Published by A.N. Raghavachar, No. 6-B, Murugesamudali Street, Madras-600001
Printed by G. Kulasekaram at Giridhar art Printers 17&19, Badrian Street, Madras-600001